తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
08 ఫిబ్రవరి 2026
పేజీలు : 8



## పెద్దపల్లి మున్సి పాలిటీపై
# కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం

- కోట్లరూపాయలతో పెద్దపల్లి పట్టణం అభివృద్ధి
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండమెజారిటీతో గెలిపించాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణారావు



**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని 2 వ పాస్తాం లక్ష్మి వార్డు, 8వ ఎరుకల కల్పన వార్డు, 09వ ఎండీ నాదీమ్ వార్డుల్లో 21 వ వార్డు నుగుల్లా మల్లయ్య ను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించి అదేవిధంగా వివిధ కూడళ్లలో రోడ్డు షో నిర్వహించి రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకవచ్చా వ ని్నారు. పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోతో పాటు బైపాస్ రోడ్డు మంజూరు చేయించామన్నారు. ప్రధాన హదారు లను అభివృద్ధి చేయడంతోపాటు వీధు ల్లో సిమెంట్రోడ్లు,మురికి కాలువలు నిర్మిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణపనులు జరుగు తున్నాయని, వాకర్స్ నడిచేందుకు వీలుగా మైదానాలను అభివృద్ధి చేస్తు న్నామన్నారు. పట్టణంలోని అనివాడ లకు తాగునీటి సౌకర్యం కల్పించా మన్నారు. మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, రైతు లకు 2లక్షల వరకు రుణమాఫీచేసి, 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమచేశామన్నారు. ఆరోగ్య శ్రీద్వారా 10లక్షలవరకు పెంచి ఉచితవైద్యాన్ని అందిస్తు న్నామని గుర్తుచేశారు. ఓట్ల సమయంలో వచ్చే బీఆర్ఎస్. బీజేపీలని ప్రజలు తరిమికొట్టాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్నిచూసి ఈనెల 11న జరగనున్నఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వార్డుల ఇంచార్జ్ మరియు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు


**జిల్లాలోని విద్యాశాఖ అధికారులతో ఎఫ్.ఎల్.ఎన్ అమలు పై ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్షా నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా లికలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లి లోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్ లో ప్రాథమిక తరగతి ఉపాధ్యాయులతో ఎఫ్.ఎల్.ఎన్ (ఎఫ్ ఎల్ ఎన్), అమలు పై జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, జిల్లా, మండల విద్యాధికారులు తో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పిల్లలకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ వంటి కనీస విద్యా ప్రమాణాలు ప్రతి విద్యార్దులకు అందించాలనే లక్ష్యంతో ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో మిడ్ లైన్ పరీక్షా ఫలితాలతో పిల్లలు చదువుతున్న ప్పటికి చదివింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నట్లు గమనించామని, పిల్లలకు చదివింది అర్థమయ్యే గ్రహణ శక్తి అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి రోజూ ప్రత్యేకంగా రీడింగ్ కోసం సమయం కేటాయిం చినప్పటికి కొంత వెనుకబడి ఉన్నామని, ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేస్తూ మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రాథమిక విద్యార్థులో సరైన విద్యా ప్రమాణాలు ఉన్న విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, ఇది చాలా ఆందోళనకర పరిస్థితులను సూచిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఒకటిన్నర నెల తర్వాత జరిగే తుది పరీక్షల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల వివరాలను సరిగ్గా నమోదు చేయాలని అన్నారు. మనం ఎక్కడ వెనుకబడి ఉన్నామో గమనించి అక్కడ మన పిల్లలు ఇంప్రూవ్ అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పాఠశాల తరగతి గదిలో ఉన్న విద్యార్థులలో కనీసం 80 శాతం పిల్లలకు చదవడం , 60 శాతం రాయడం, 90 శాతం నెంబర్ ల గుర్తింపు , 80 శాతం బేసిక్ మ్యాథ్స్ ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఏ రంగంలో వెనుకబడి ఉన్నారో గమనించి అక్కడ అధిక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను మిగతా 6లో

# ఏయ్ ఒవైసీ .. కరీంనగర్ నా అడ్డా

**కరీంనగర్ కార్పొరేషన్ పై ఎగిరేది కాషాయ జెండానే ❑చెప్పినట్లుగానే కేసీఆర్ ను ఫాంహౌజ్ కు పంపి గులాబీ జెండాను పాతరేసిన ❑ఈసారి పచ్చ జెండాను పాతిపెట్టేదాకా విశ్రమించబోను ❑ఎంఐఎం కు మేయర్ పీఠం అప్పగించేందుకు కాంగ్రెస్ ఒప్పందం ❑ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలంతా బీజేపీవైపే ❑అసదుద్దీన్ ఒవైసీకి కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్**



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):**
కరీంనగర్ లో ఎంఐఎం కు మేయర్ సీటును అప్పగించేందుకు కాంగ్రెస్ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. అందుకోసమే ఒవైసీ జగిత్యాల, కరీంనగర్ వచ్చి ఎంఐఎం సత్తా చూపుతామంటూ, కరీంనగర్ మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని బీరాలు పలుకుతున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఒవైసీని ఉద్దేశించి "ఏయ్ ఒవైసీ...కరీంనగర్ నా అడ్డా. ఇక్కడ ఎగిరేది కాషాయ జెండానే. పచ్చ జెండాను పాతరేస్తా. గతంలో నేను చెప్పినట్లుగానే బీఆర్ఎస్ ను భూస్థాపితం చేస్తా. మళ్లీ చెబుతున్నా.. ఈసారి పచ్చ జెండాను పాకిస్తాన్ కు పంపుతా"అని అన్నారు. ట్రిపుల్ తలాఖ్ తో ముస్లిం మహిళలు పడుతున్న బాధలను తొలగించేందుకే మోదీ ప్రభుత్వం ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేశారని చెప్పారు. ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలకు మేలు జరిగిందా? లేదా? సమాధానం చెప్పాలని ఒవైసీని ప్రశ్నించారు. కరీంనగర్ లో కాషాయ జెండా ఎగరేలా? పచ్చ జెండా ఎగరాలా? ఆలోచించి తీర్పు ఇవ్వాలని ప్రజలకు విజ&ఝప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ను మతం పేరుతో చిచ్చు పెట్టి మారణ హోమం సృష్టించేందుకే ఎంఐఎం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ గెలిచే పరిస్థితే లేదని, ఈసారి 4 సీట్లకే పరిమితం కాబోతోందని జోస్యం చెప్పారు. పొరపాటున ఎంఐఎం ను గెలిపిస్తే కరీంనగర్ లో ప్రజలు ప్రశాంతంగా ఉండే పరిస్థితే ఉండదని చెప్పారు. ముస్లింలను రెచ్చగొట్టి లబ్ది పొందుతున్న ఒవైసీ కుటుంబం పెద్ద ఎత్తున ఆస్తులు కూడగట్టి ముస్లింలను మాత్రం బికారులను చేసిందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు కరీంనగర్ లోని బ్యాంక్ కాలనీ, భగత్ నగర్, భగత్ సింగ్ విగ్రహ చౌరస్తా వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. వేలాది మంది తరలివచ్చిన ఈ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో బీజేపీ అభ్యర్థులు సునీల్ రావు, చొప్పరి జయశ్రీ, వీణంక రేణుక నాంపల్లి శ్రీనివాస్, పొన్నల లక్ష్మీ మొండయ్యలను గెలిపించాలని కేంద్ర మంత్రి అభ్యర్థించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ... బ్యాంకు కాలనీలో 24, 51 డివిజన్లో స్మార్ట్ సిటీ కింద చాలా సిసి రోడ్లు వేయించాను డ్రైనేజీలు కట్టించాను. పలుకానీలకు అనుబంధంగా పెద్ద రోడ్లన్నీ వేయించాము. బ్యాంక్ కాలనీలోని పార్కును అమృత్ నిధుల ద్వారా ఆధునికరించి ఇక్కడి ప్రజలకు అందుబాటులోకి తెచ్చాను. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఇక్కడ అభివృద్ధి జరిగింది. 51వ డివిజన్లోనూ చాలా సిసి రోడ్లు వేసాము. గోపి కృష్ణ ఫంక్షన్ హాల్ నుంచి చొప్పదండికి కలిసే రోడ్డు మెయిన్ రోడ్డు ను కేంద్ర నిధులతో వేసాము. ఈ కాలంలో గతంలో తగునీటికి ఇబ్బంది ఉండేది కొత్త పైప్ లైన్లు వేసి మెరుగుపరిచాము. ఇంకా కొన్నిచోట్ల తగునీటి సరఫరాను మెరుగుపరుస్తాము కొత్తగా సిసి రోడ్లు వేస్తామని, బీజేపీకే మేయర్ పీఠం ఖాయమైంది. ఈ సమయంలో 24, 51 డివిజన్లలోనూ బీజేపీ అభ్యర్థులు ఒంటెల సత్యనారాయణరెడ్డి, బండారు వేణులను గెలిపిస్తే అత్యధిక నిధులను తీసుకొచ్చి బ్యాంక్ కాలనీ పరిసర ప్రాంతాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తా అని తెలిపారు. స్టేడియం నుంచి గోదాం గడ్డకు వెళ్లే రోడ్డు వేశాం. దోబీ ఘాట్ నుంచి బైపాస్ రోడ్డు వరకు మొత్తం సీసీ రోడ్డు కొత్తగా వేసాం. ఉమెన్స్ కాలేజ్ నుంచి సాయి కృష్ణ థియేటర్ రోడ్డు అద్భుతంగా తీర్చిదిద్దాం . ఓల్డ్ ఫిషరీస్ ఆఫీస్ రోడ్డు కొత్తగా వేసాం. కరీంనగర్ లోనే రజకులకు మోడ్రన్ దోభీ ఘాట్ ను రూపాయలు 2 కోట్లతో నిర్మించామని,నేను 1500 కోట్ల నిధులను కేంద్రం నుండి తీసుకొచ్చి అభివృద్ధి చేసిన, ఆ వివరాలతో బుక్ లెట్ ప్రింట్ చేసి ఇంటింటికీ పంపితే.. గంగుల కమలాకర్ ఇవి మా నిధులని చెబుతున్నడు. నేనడుగుతున్నా, గంగుల ముఖం మోదీకి తెలుసా? బీజేపీకి నిధులిస్తారు తప్ప బీఆర్ఎస్ పోయి అడిగితే నిధులిస్తారా? కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 4 సీట్లకే పరిమితం కాబోతోంది. ఇది తెలిసే గంగుల ఒ కరపత్రం కొట్టించి మేమే నిధులు తెచ్చామని తప్పుడు ప్రచారానికి సిద్ధమైనరు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదలా నిధులు తీసుకొస్తా. పన్నులు భారం లేకుండా కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా. దయచేసి అభివృద్ధిని మధ్యలో ఆపవద్దని విజ&ఝప్తి చేస్తున్నానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

## మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు

### 20వ వార్డులో టిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రచారం



**ముస్తాబాద్ ఫిబ్రవరి 7( జనం సాక్షి)**పదేళ్లలో సిరిసిల్ల జిల్లాను ప్రగతి పదమున నిలిపిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మద్దతుగా నిలిచి పార్టీ నిలిపిన 20వ వార్డులో షాగాల హరిప్రసాద్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లను కోరారు. శుక్రవారం సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 20వ వార్డుల ఆయన బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న హరిప్రసాద్ తో కలిసి ఓటర్లను ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని ఓటేస్తారా ప్రజలకు సౌకర్యంగా అందుబాటులో ఉండాలనే సంకల్పంతో కేసీఆర్ ఏర్పాటు చేసిన సిరిసిల్ల జిల్లాను కొనసాగించాలని ఆలోచన చేసి ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## చీకోడ్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులకు భూమి పూజ



**ముస్తాబాద్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలంలోని చీకోడ్ గ్రామంలో మూడు వివోల గ్రామైక్య సంఘాలకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన బిల్లింగ్ పనులకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన ఆంజనేయులు, ఉప సర్పంచ్ ఆస రంజిత్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి ఈ పనులు ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వార్డ్ మెంబర్లు బాద నరేష్, గున్నాల వెంకటస్వామి, కరెడ్ల సునంద, పిట్ల అనిత, గున్నాల రేఖ, గున్నాల శివ కుమార్, గొట్టిగళ్ల స్వప్న, బనుక నాగరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.అలాగే సీసీ శోభన్ గారు, గ్రామైక్య సంఘాల వివోల అధ్యక్షులు, సీఏలు, మాజీ ఎంపీటీసీ కొప్పు లక్ష్మణ్ హాజరయ్యారు. గ్రామ ప్రజల తరఫున గున్నాల రాజు, ఆస సురేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు మౌలిక వసతుల అభివృద్ధికి ఈ పనులు దోహదపడతాయని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## సెల్ ఫోన్ చోరీ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష



**ముస్తాబాద్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి)**సెల్ ఫోన్ చోరీ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రెండు వేలు జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు ఎల్లారెడ్డి పేట మండలానికి చెందిన ఓ మహిళ ముస్తాబాద్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా, 2025 సెప్టెంబర్ 11వ తేదీ రాత్రి 1 గంట సమయంలో ముస్తాబాద్కు చెందిన మీస విష్ణు ఆసుపత్రిలోకి చొరబడి మహిళకు చెందిన సెల్ ఫోన్ను చోరీ చేశాడు.ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ గణేష్ కేసు నమోదు చేసి, నిందితుడు మీస విష్ణును అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించారు. అనంతరం కోర్టులో ఛార్జ్షీట్ దాఖలు చేశారు.కోర్టులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల సందీప్ వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ సాక్షులను ప్రవేశపెట్టారు. కేసుకు సంబంధించిన పూర్వాపరాలను సమగ్రంగా పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడు మీస విష్ణు దోషి అని నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్షతో పాటు రెండు వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ 10వ తరగతి పోస్టర్ ఆవిష్కరణ



**ముత్తారం ఫిబ్రవరి 07(జనంసాక్షి)**ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన 'మిషన్ 10వ తరగతి' అను పోస్టర్ను శనివారం ముత్తారం స్థానిక సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ 10వ తరగతి" కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ,ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నారు మొట్టమొదటి స్థానాన్ని పొందిన విద్యార్థికి రూ.5 లక్షలు,రెండవ స్థానానికి రూ.3 లక్షలు,ప్రతి జిల్లా టాపర్కు రూ.2 లక్షలు, అసెంబ్లీ ప్రతి నియోజకవర్గ టాపర్లకు రూ.1 లక్ష చొప్పున,అలాగే మండల టాపర్లకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ పథకం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు వర్తిస్తుందని తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ముత్తారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై రవికుమార్ చేతుల మీదిగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ 10వ తరగతి' అను పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది,పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీమ్స్ బృందం



**రుద్రంగి ఫిబ్రవరి 7 ( జనం సాక్షి)**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మహిళల రక్షణకు షి టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు, యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు.

జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలని,నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని జిల్లా షీ టీం అధికారిని ప్రమీల తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మి రెడ్డి,షీ టీం సభ్యులు వీరయ్య, శ్రీనివాస్,ప్రియాంక, శ్రీలత మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మహిళ భవనానికి భూమి పూజ చేసిన సర్పంచ్ కోటగిరి ఎల్లవ్వ

**ముస్తాబాద్ ఫిబ్రవరి 6 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం రామలక్ష్మం పల్లె గ్రామ సర్పంచి కోటగిరి ఎల్లవ్వ ఎల్లయ్య గారి ఆధ్వర్యంలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రామలక్ష్మి పల్లె గ్రామంలో మహిళలూ ఎదగాలని ఒక సంకల్పంతో ప్రభుత్వము సంఘ భవనాలను నిర్మించడం జరుగుతుంది. వ్యాపారంలో సహాయం చేస్తూ వారి కుటుంబాన్ని పోయి పోషించాలని ఒక సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాక రామస్వామి, మాజీ సర్పంచి దమ్మ రవీందర్ రెడ్డి, పంచాయతీ పాలకవర్గం, వివిధ పార్టీ నాయకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు



## జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు భారీ విరాళం



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి)** సిరిసిల్లలోని జెడ్పిహెచ్ఎస్ కుసుమ రామయ్య ఉన్నత పాఠశాలకు ప్రవాస భారతీయులు డాక్టర్ కుసుమ విఠల్ 10 లక్షల రూపాయల భారీ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మోతిలాల్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ఈ విరాళం అందించడం విశేషమని, ఈ విరాళం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ "మేము కూడా ఉన్నత స్థానాలకు చేరగలమని ఆశాభావం వారిలో ఉంటుందని".ఆయన ఈ విరాళం అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం కుసుమ విఠల్ మాట్లాడుతూ ఈ సహాయం ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్న పేద విద్యార్థులందరికీ వారి విద్యా అవసరాలకు, మౌలిక వసతులకు, ప్రతిభావృద్ధికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. కుసుమ విఠల్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పాకాల శంకర్ గౌడ్, కుసుమ శ్రీధర్, వేముల శ్రీనివాస్, భూమేష్, పురుషోత్తం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హరిపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ క్లీనింగ్



**ముత్తారం ఫిబ్రవరి 07(జనంసాక్షి)** ముత్తారం మండలం హరిపురం గ్రామ పంచాయితీలో ఉన్న వాటర్ ట్యాంక్ నుగ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ఆధ్వర్యంలో శనివారం పంచాయతీ కార్మికులు శుభ్రపరిచారు.ఈ మేరకు సర్పంచ్ మాట్లాడుతూ గత కొంత నెలలుగా త్రాగునీరు కలుషితం అవునతున్న పట్టించుకోలేదని అధికార బాధ్యత చేపట్టిన కొద్దిరోజుల నుండి గ్రామ సమస్యలపై చర్యలు తీసుకొని ఈ పనులు చేపడుతున్నామని అన్నారు. గ్రామ ప్రజలకు తాగు నీటికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని వాటర్ ట్యాంక్ ను శుభ్రపరచడం జరిగిందని తెలిపారు. అలాగే వాటర్ ట్యాంక్ క్లీనింగ్ అనంతరం బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు రోగాల పాడిన పడకుండా వ్యాధులు ప్రబలకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని తెలిపారు.తాగునీటి వాటర్ ట్యాంకును శుభ్రం చేయడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# ఏఐ, మిషన్ లర్నింగ్ లో విద్యార్థినికి గోల్డ్ మెడల్




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఉద్యోగి లక్ష్మీ కాంతారావు కూతురు కైలాస మోనా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లర్నింగ్ విభాగంలో బంగారు పతకం సాధించింది. శనివారం హైదరాబాద్ జేఎన్టీయూ లో నిర్వహించిన స్నాతకోత్సవంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పి.కిషన్ కుమార్ రెడ్డి మోనాకు బంగారు పతకంతో పాటు పట్టా అందించి, అభినందించారు. స్థానిక విఠల్ నగర్ నివాసి, సింగరేణి ఆర్జి-3, ఓసిపి-2లో డ్రైవర్ గా విధులు నిర్వహించే కైలాస లక్ష్మీ కాంతారావు, సంధ్యారాణి దంపతుల ద్వితీయ కుమార్తె మోనా ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మిషన్ లర్నింగ్ విభాగంలో హుజురాబాద్ కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో డిగ్రీలో యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను బంగారు పతకం సాధించడంలో తన తల్లిదండ్రుల కృషి, మేనమామ ప్రోత్సాహం ఎంతో ఉందని, కాలేజీ అధ్యాపక బృందం తనకు ఎంతో సహకరించారని తెలుపగా..తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె సాధించిన విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# మహిళ సంఘ భవనానికి సర్పంచ్ మోర లక్ష్మీరాజం భూమి పూజ



**(జనంసాక్షి) : తంగళ్ళపల్లి** మండల కేంద్రం లో మహిళా సమైక్య భవనానికి సర్పంచ్ మోర లక్ష్మీరాజం భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఈ.జి.ఎస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనానికి 10 లక్షల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సమైక్య భవన నిర్మాణానికి గ్రామపంచాయతీ ఆవరణలో పాలకవర్గ సభ్యులతో చర్చించి స్థలం కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ భవనాన్ని త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. మండలంలో ఐదు మహిళా సమైక్య సంఘాల భవనాలు అవసరం ఉన్నప్పటికీ గత ప్రభుత్వం మహిళలను పట్టించుకున్న పాపాన పోలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి వారికి నిధులను కేటాయిస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేశారని వెల్లడించారు. అలాగే భవన నిర్మాణానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మంత్రులకు, సీఎం రేవంత్ రెడ్డికి మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, నాయకులు లింగాల భూపతి, ఆసాని సత్యనారాయణ రెడ్డి, వార్డు సభ్యులు, సెక్రటరీ సమీర్,ఏపీఎం చంద్రయ్య, ఈసీ రాజనర్సు, సీసీలు, తిరుపతి, పరశురాములు, మహిళా సమైక్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని సమగ్రాభివృద్ధి కోసమే తమ ఆరాటం

## బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, (జనంసాక్షి) :** మంథని పట్టణ సమగ్ర అభివృద్ధి కోసమే తమ ఆరాటం అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం మంథని పట్టణంలోని గాంధీ చౌక్ ఏరియా,7,8,9 వ వార్డుల్లో ఆయా వార్డుల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అభివృద్ధి చేస్తామంటూ ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు ఈ రెండేళ్ల కాలంలో ఏం చేశారని ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికలు, ఓట్లు వస్తేనే ప్రజలు వారికి గుర్తుకు వస్తారని ఆయన విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్ల కాలంలో మంథని ఎంత అభివృద్ధి చెందిందో బేరీజు వేసుకోవాలని, పట్టణ సమగ్రాభివృద్ధి కోసమే ఆరాటపడుతున్నామని ఆయన అన్నారు. మంథని మున్సిపాలిటీ లో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరితేనే ప్రజలకు ప్రయోజనం ఉంటుందని, అవినీతిరహిత పాలనను అందిస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుని పట్టణ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## కూరగాయల మార్కెట్ ను ప్రారంభించిన సర్పంచ్ దుర్గవ్వ నవీన్



**ముస్తాబాద్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి)**తెర్లుమద్ది గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ ప్రారంభించిన సర్పంచి బైతి దుర్గవ్వ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి కూరగాయల మార్కెట్ గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. సేవలను తండా, మొర్రాపూర్, గ్రామాల ప్రజలు అంగడికి రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

### మాజీ ఎమ్మెల్యేకు నివాళులు అర్పించిన శ్రీను బాబు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఉన్న రాంరెడ్డి కాంప్లెక్స్‌లో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి చిత్రపటానికి శనివారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాంరెడ్డి కుటుంబ సభ్యులు సునీల్ రెడ్డి, లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



# ఖనిలో కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ 'ఛార్జ్ షీట్'



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలన పూర్తి వైఫల్యాలకు నిలయంగా మారిందని విమర్శిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో భారీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి 'ఛార్జ్ షీట్'ను విడుదల చేసింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత రెండేళ్లుగా నగర ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించ డంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. ప్రస్తుత పాలన గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని గుర్తు చేస్తూ ప్రజా కంటకమంగా మారిందని, రామగుండం నేడు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని వారు ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ నాయకులు అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నగరంలో పెరుగుతున్న రౌడీయిజం, గూండాయిజాన్ని అడ్డుకునేందుకు బీజేపీ రాజీలేని పోరాటం చేస్తుందని స్పష్టం చేస్తూ, ప్రజలు రాబోయే ఎన్నికల్లో అవినీతి కాంగ్రెస్ పాలనకు స్వస్తి పలికి బీజేపీని ఆదరించాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో నాయకులు బల్మూరి వనిత, మెరుగు హనుమంతు గౌడ్, రావుల రాజేందర్, బలుమూరి అమరేందర్, కోమల్ల మహేష్, కాసిపేట శివాజీ పాల్గొన్నారు.

# మంథని పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## ఎన్నికల ప్రచారంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసిసిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ప్రజలను కోరారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పలు వార్డుల్లో శ్రీను బాబు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు మద్దతుతో మంథని మున్సిపల్ పరిధిలో 13 వార్డుల్లో బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని, మంథని పట్టణ అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుంటూ ముందుకెళ్తుందని అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మున్సిపల్ ఎన్నికల కో-ఆర్డినేటర్ అధిత, మంథని మున్సిపల్ మాజీ చైర్మన్ పెంద్రు రమాదేవి, కిసాన్ సేల్ జిల్లా చైర్మన్ ముసుకుల సురేందర్ రెడ్డి తో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై కేటీఆర్‌తో సర్పంచ్ రేసు రఘు భేటీ



**ముస్తాబాద్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం గన్నవాని పల్లె గ్రామ సర్పంచ్ రేసు రఘు శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించవలసిందిగా సర్పంచ్ రఘు కేటీఆర్‌ను కోరారు. అలాగే గన్నవాని పల్లె గ్రామాన్ని ఒకసారి సందర్శించవలసిందిగా ఆహ్వానించారు.నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రేసు రఘుకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామాభివృద్ధిపై సానుకూల స్పందన వ్యక్తం చేశారు. గ్రామ సందర్శనకు ఆహ్వానం అందడంపై కేటీఆర్ హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాచర్ల బాలయ్య, గన్నె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 15వ డివిజన్‌లో గులాబి జెండా ఎగరాలి

## బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** 15వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బుర్ర శశికళముత్యాలుగౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రామగిరి మండల బీఆర్ఎస్ నాయకులు పూదరి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రామగిరి మండలంలో వున్న వెంకట్రావుపల్లి గ్రామాన్ని రామగుండం కార్పోరేషన్‌లో విలీనం చేశారని, కాబట్టి రామగిరి మండలంలోని గ్రామ బీఆర్ఎస్ పార్టీ పోస్టులను రద్దు చేశామన్నారు. దీంతో కొంత మంది నాయకులు బీఆర్ఎస్ శాఖలో పని చేస్తున్నానని బూడిద సమ్మయ్య తెలిపి కాంగ్రెస్ మద్దతు పలుకుతున్నాడని అతన్ని బీఆర్ఎస్ పార్టీ నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. అవకాశవాదులను ఓడించాలని తెలిపారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పని చేస్తున్న బుర్ర శశికళముత్యాలు గౌడ్‌ను బీఆర్ఎస్ కార్పోరేటర్‌గా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు సంకీస రవీందర్, మాజీ కార్పోరేటర్ కోంద్ర స్టాలీన్‌గౌడ్, కాపురబోయిన భాస్కర్, మేదరవేని కుమార్‌యాదవ్, డి. శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయసాయి వార్షికోత్సవ వేడుకలు





**బోధన్, ఫిబ్రవరి 7 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణంలోని విజయసాయి పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్స వంతో పాటు పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రవ ముమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వక్త భారతీయం సత్యవాణి ముఖ్య అతిథిగా విచ్చేసాలరు. విద్యార్థులు చదువును జీతం కోసం, జీవితం కోసం చదవాలని, అనాదిగా భారతదేశం వేదాలకు,. విలువలకు నెలవైనదని, సంస్కృతి, సంప్రదా యములను నేటి తరం విస్మరిస్తు న్నార న్నారు. తల్లిదండ్రులు ఇతర పిల్లలతో పోల్చకుండా పిల్లలలోని సృజనాత్మకతను గుర్తించి వారి అభిరుచులకు తగిన విధంగా పిల్లలను పెంచాలని తల్లి దండ్రులకు సూచించారు. బయటదొరికే చిరుతిండ్లలో అనేక రకాలైన మత్తుపదారాలు కలుపుతున్నారని వాటికి బానిస కాకూడదని, మెదడుకు అని పెట్టే ఝాన్సీరాణి, వివేకానం దుడు వంటి ప్రముఖుల చరిత్రను వివరించాలన్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, వీఆర్వో ఐఆర్ చక్రవర్తి, ప్రైమరీ ఇన్చార్జి ప్రసూన, అకాడమిక్ ఇన్చార్జి సువర్చల, పాఠశాల విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఇనుప పైపుల దొంగలించిన వ్యక్తులను పట్టివేత



**గంభీరావుపేట ఫిబ్రవరి 7 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్త ఫానగర్ నగర్ గ్రామ శివారులో గల కాకతీయ కెనాల్ సంబంధి ంచిన ఎం ఆర్ కె ఆర్ కంపెనీ యొక్క ఇనుప పైపులను గ్యాస్ కట్టర్ తో కట్ చేసి ముక్కలుగా చేసి మాచారెడ్డి గ్రామానికి చెందిన హమీద్ కి అమ్మిన1) బాబు ,2) షేక్ ఇంతియాజ్ 3) హమీద్ మరియు ఇతరుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది, ఇట్టి కేసు చేధించిన కానిస్టేబుల్ శ్రీనాథ్,బాల శ్రీనివాస్, నరేందర్ లను ఎస్సై అనిల్ కుమార్ అభినందించారు.

## నేటితో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్ గడువు

### 216దరఖాస్తులు.. 134 మంది వినియోగించుకున్నారు




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(జనంసాక్షి)** మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న జరుగుతున్న క్రమంలో ఎన్నికల విధులలో పాల్గొనున్న ఉద్యోగులకు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుంది. సిరిసిల ,వేము లవాడ మున్సిపల్ పరిధిలో శనివారం వరకు 216 మంది పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖా స్తులు చేసుకోగ శనివారం వరకు134 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.నేటి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వేసే అవకాశం ఉంటుంది.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

### రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్

### డివిజన్‌లలో మౌళిక వసతులు కల్పిస్తాం



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** స్థానిక కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అందరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రామగుండం శాసన సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్ సింగ్ కోరారు. శనివారం 14,15,16,17,18,19,20 డివిజన్‌లలో కార్నర్ సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 2సంవత్సరాల కాలంలో గోదావరిఖనిలో, రామగుండంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ముఖ్యంగా 8వ కాలనీలో నూతన రోడ్లు, స్ట్రీట్ లైట్స్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, హైమాస్ లైట్స్,డైలీ మార్కెట్ యార్డ్,అల్లూరులో గవర్నమెంట్ స్కూల్లోకి కాంపౌండ్ వాల్,వాష్ రూమ్స్ మరియు అన్ని డివిజన్‌ను కలుపుకోబోయే డ్రైనేజ్ కాలువను ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశామన్నారు. ప్రజలు గమనించి అభివృద్ధిని చూసి ఆలోచించి అధికార పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఇంకా ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామని, అలాగే రాష్ట్రంలో ప్రవేశపె డుతున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే ఈ ప్రాంతం సమగ్ర అభివృద్ది సాధిస్తుందని, కాంగ్రెస్ అభ్యర్థులను చేతి గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో అభ్యర్థులు బాదావత్ శంకర్‌నాయక్, బత్తిని స్వరూపశ్రీనివాస్, గడ్డం భాగ్యలక్ష్మీ తిరుపతి, అనుము స్వరూపరాములు, దేవనపల్లి చక్రపాణి, మారెల్లి సుశీలారాజిరెడ్డి, బండ రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటీ రాజేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి వేధింపులతో కారోబార్ ఆత్మహత్య



**బోధన్, ఫిబ్రవరి 7 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెంటాకుర్దు గ్రామ పంచాయతీ కార్యదర్శి వేధింపుల వల్ల పంచాయతీ కారోబార్ నీరడి బాబు(38) ఆత్మహత్య చేసుకున్నట్లు బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామానికి చెందిన నీరడి బాబు (38), బోధన్ మండలంలోని పెంటాకుర్దు గ్రామములో బిల్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 5వ తేదీ ఉదయం బాబు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 6వ తేదీన మృతి చెందారు మృతుడి భార్య నీరడి కవిత ఫిర్యాదు మేరకు పెంటాకుర్దు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉదయభాస్కర్ గత కొంతకాలంగా తన భర్తను మానసికంగా వేధిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఇంటి పన్నులు వసూలు చేసి ఇచ్చినప్పటికీ, లెక్కల్లో తేడాలు ఉన్నాయంటూ అందరి ముందు అవమానించారని, తన భర్త గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించారని ఆమె ఆరోపించారు. ఈ వేధింపుల వల్లే మనస్తాపానికి గురై తన భర్త ఆత్మహత్య చేసుకున్నారని, దీనికి సంబంధించి బాబు రాసిన ఆత్మహత్య లేఖ కూడా లభ్యమైందని ఆమె పేర్కొన్నారు. తన భర్త మృతికి కారణమైన పంచాయతీ కార్యదర్శి ఉదయభాస్కర్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని మృతుని భార్య కవిత దరఖాస్తు ఇవ్వగా. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ కట్టడాల

### కూల్చివేతకు తీర్మానం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి చందనపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామ సభను సర్పంచ్ కొండ మంజుల – శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామ సభలో డ్రైనేజీలు ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించడంతోపాటు నూతన గృహాల క్రమబద్ధీకరణ కు తీర్మానం చేశారు. ఈ గ్రామ సభలో ఏఈఓ మౌనిక, టూ టౌన్ ఎస్ఐ హైమదుల్లా, జిపిఓ నరేందర్, మండల శోభరణి, ఏఎన్ఎం అనూష, పంచాయతీ సెక్రటి సునీల్, ఉప సర్పంచ్ రజిత రాంచందర్, వార్డు సభ్యులు గిరి సౌదర్య ,బోగే రాజు, కుమ్మరి స్వామి, దాసరి మమత, రామగిరి వెంకటేష్, తబుసాము, కాంగ్రెస్ పార్టీ రామగిరి మండల కన్వెనర్ పేరాల మహేష్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

### మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 6 (జనం సాక్షి )** మునిసిపల్ ఎన్నికల బరిలో ఉన్న ఆరవ వార్డు బి.ఆర్.ఎస అభ్యర్థి దూడం రజనీ శ్రీనివాస్ గెలుపు కోసం బిఆర్ఎస్ నాయకులు బూర భాస్కర్, తాటి వెంకన్నల ఆధ్వర్యంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఇచ్చిన హామీలను అమలు చేయలేదని టిఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజల సంక్షేమం వార్డు అభివృద్ధి కోసం బిఆర్ఎస్ అభ్యర్థికే అవకాశం కల్పించాలని కోరారు. . కార్యక్రమంలో బూట్ల మోహన్, డాక్టర్ వెంకన్న, శ్రీగాదమోహన్, కట్ల సంజీవ్, గోపి, సిరిసిల్ల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్కు ప్రచారంలో చుక్కెదురు

**చొప్పదండి, ఫిబ్రవరి 7 (జనం సాక్షి ):** చొప్పదండి పట్టణంలోని ఆరో వార్డులో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ప్రచారాన్ని నిర్వహించగా చుక్కెదురైంది. టిక్కెట్టు ఆశించి బీఫామ్ దక్కని కల్లపల్లి కోమలత –మహేష్ దంపతులు ఆయన ప్రచారాన్ని అడ్డుకున్నారు. తమ వార్డుకే వచ్చి ప్రచారం చేస్తావా అంటూ హెచ్చరికలు చేశారు .ఒక దశలో రవిశంకర్ ను పట్టుకొనే ప్రయత్నం చేయగా తొందరగా కారు ఎక్కి వెళ్లిపోయారు.

## కామారెడ్డి లింగంపేట్ కేంద్రాలలో సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక దాడులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (జనం సాక్షి)**శనివారం సహాయ పౌర సరఫరాల అధికారి మరియు డిప్యూటీ తహసీల్దార్ లతో కూడిన రెండు ప్రత్యేక బృందాలు కామారెడ్డి పట్టణం మరియు లింగంపేట ప్రాంతాలలోని వివిధ వాణిజ్య సంస్థలపై దాడులు నిర్వహించాయి. తనిఖీల సమయంలో, పలు వాణిజ్య సంస్థలు గృహ వినియోగానికి కేటాయించిన ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తున్నట్లు గుర్తించబడింది. ఇది పెట్రోలియం ఉత్పత్తులు సరఫరా మరియు పంపిణీ నియంత్రణ కంట్రోల్ ఆర్డర్ నిబంధనలకు, అలాగే అత్యవసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6ం కు విరుద్ధం.దీని నేపథ్యంలో 24 కేసులు నమోదు చేయబడగా, 49 గృహ ఎల్పీజీ సిలిండర్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.గృహ ఎల్పీజీ సిలిండర్లు అక్రమ వినియోగం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడమే కాకుండా ప్రజా భద్రతకు కూడా తీవ్రమైన ముప్పు ఏర్పడుతుంది. ఇటువంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు కొనసాగించబడతాయి మరియు జిల్లాలో అవసర వస్తువుల అక్రమ మళ్లింపును అరికట్టేందుకు అమలు చర్యలను మరింత కఠినతరం చేయడం జరుగుతుందన్నారు.

## రామభాయి త్యాగం మరువలేనిది

### మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు



**గంభీరావుపేట ఫిబ్రవరి 7 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 126 వ జయంతిని పురస్కరించుకొని మొబైల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభారతదేశ సామాజిక చరిత్రలో బీఆర్ అంబేద్కర్ పేరు ఎంతటి విప్లవాత్మకమో, ఆయనకు నీడలా నిలిచిన మహిళ రామభాయి అంబేద్కర్ పాత్ర అంతే గొప్పది. నేడు రమాబాయి జీవితాన్ని కేవలం అంబేద్కర్ భార్య అనే పరిధిలో కాకుండా, ఒక త్యాగమూర్తి, అవగాహన గల భార్య, సామాజిక మార్పుకు మౌన సైనికురాలుగా చూడాల్సిన అవసరం ఉంది. రామభాయి ఒక సాధారణ మహిళ కాదు, చదు వులు లేని గ్రామీణ నేపథ్యానికి చెందిన మహిళ. చిన్న వయసులోనే వివాహం, పేదరికం, కుటుంబ బాధ్యతలు ఇవన్నీ ఆమె జీవితాన్ని కఠినతరం చేశాయి. కుమార్ మండల నాయకులు 5 వాడు సభ్యులు ఎగదండి అర్జున్ దోసల శంకర్ గన్నే నాగరాజు ఈ కార్యక్రమంలో తదితరులు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ సతీమణి రమాబాయ్ 128వ జయంతి



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 07,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ యువజన యూత్ అధ్యక్షులు గడ్డమీది సాయి చంద్ ఆధ్వర్యంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి మాతా రామబాయి 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొల్లపల్లి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ హాజరయ్యారు. భారత రాజ్యాంగ రచనకు ప్రత్యక్ష కారణం మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అయితే పరోక్షంగా తల్లి రామబాయ్ కారణం అన్నారు. జాతి పిల్లల భవిష్యత్ కోసం తన పిల్లలను త్యాగం చేసిన త్యాగశీలి తల్లి రామబాయ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రాల రాజిరెడ్డి, పందిర్ల సుధాకర్ గౌడ్, స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్ గౌడ్, 9వ వార్డు సభ్యులు పాశం హరిష్, స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు మారుపాక హరిష్, ఎండి జబ్బార్, ముద్రకోళ్ల సురేష్, పాశం సాగర్, బండి అందే సమాయేల్, అందే దేవ చంద్రం, ఎండి షాకీర్, అందే లింగంలు పాల్గొన్నారు.

## నూతన ఫర్టిలైజర్ కార్యవర్గం ఎన్నిక



**గంభీరావుపేట ఫిబ్రవరి 07 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో నూతన మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ కార్యవర్గం శనివారం రోజు ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా సుద్దాల వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా బి అశోక్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్ కోశాధికారిగా పెంటయ్య సలహాదారులుగా పల్లె రాజు ఎన్నుకున్నారు

## జీఎంను సన్మానించిన రత్నాపూర్ సర్పంచ్



**రామగిరి జనం సాక్షి:02**రామగిరి మండలం రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ ను సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈయన రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మురికి కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయడానికి ఫీల్డ్ విజిట్ చేశారు.

## కార్పొరేషన్‌లో అభివృద్ధిని కొనసాగిద్దాం

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఈరోజు తిలక్ నగర్ చౌరస్తా 41, 55, 56వ డివిజన్లలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పును వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యా-వైద్య రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజలకు తెలియజేశారు.రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి, రామగుండం అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రజలను ఆయన హృదయపూర్వకంగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన టిఆర్ఎస్ శ్రేణులు



**సదా శివనగర్ ఫిబ్రవరి 7 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం పద్మాజివాడి చౌరస్తాలో టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కేటీఆర్ కు స్వాగతం పలికారు ఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ కూడా ఆయన వెంట ఉన్నారు .ఈ సందర్భంగా తెలంగాణ పార్టీ నినాదాలు చేస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టపాకాయలు కాలుస్తూ సంతోషం వ్యక్తం చేశారు బాన్సువాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి వెళుతున్న విషయం తెలుసుకొని పద్మాజీ వాడి చౌరస్తాలో ఆయనను కలవాలని కార్యకర్తలు నాయకులు దాదాపు 300 మంది రోడ్డుపై ఆపి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి ఉద్యమ నాయకుడు పడిగేల రాజేశ్వరరావు జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ మొయినుద్దీన్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తీగల నాగ గౌడ్ నూతనంగా ఎన్నికైన సర్పంచులు శ్రీనివాస్, ఉమర్, రంగారావు, గంగాధర్ ,పెద్ద ఎత్తున మాజీ సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు మండల నాయకులు హాజరయ్యారు.

## రత్నాపూర్ ఆర్‌డఆర్ కాలనీలో ఆర్జీ-3 జీఎం సుంకర మధుసూదన్ పర్యటన



**రామగిరి జనం సాక్షిఫిబ్రవరి 7 :** ఆర్జీ-3 డివిజన్ రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్‌డ ఆర్ కాలనీ సమస్యలపై శనివారం జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పర్యటించారు. లధ్నాపూర్ పాత, కొత్త ఆర్‌డఆర్ కాలనీలో సమస్యలపై అధికారులతో కలిసి చర్చించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచనతో ఆయన ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి వరద నీరు బయటకు పంపించే ప్రణాళికను తయారు చేశారు. ముఖ్యంగా ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల వరకు డ్రైనేజ్ నిర్మించాలని నిర్ణయించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డ్రైనేజ్ నిర్మించనున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో భూసేకరణ చేశామని అధికారులు తేల్చి చెప్పారు. అదేవిధంగా ఈ ఆర్ అండ్ ఆర్ కాలనీలో సమస్యలు ఉంటే పరిష్కరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, సివిల్ డీజీఎం బి రాజేంద్రప్రసాద్, ఎస్టేట్ మేనేజర్ కనవేన ఐలయ్య, సర్వే డీజీఎం జనార్ధన్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి శబరుద్దీన్, సివిల్ ఈ. ఈ శ్రీనివాస్,ఏ ఈ గట్టు సాయికిరణ్, స్థానిక నాయకులు పబ్బా మొగిలి, గెల్లు కృష్ణ, సూత్రం శ్రీధర్, బైరంగుల యాదగిరి, మటన్ రాజు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**కమ్మరపల్లి ఫిబ్రవరి 07(జనంసాక్షి)** మండలంలోని హాసకొత్తూరు గ్రామంలో శనివారం రోజున సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ ననిమెల రేవతి గంగారెడ్డి పంపిణీచేశారు. లబ్ధిదారులు గోపాల్ సాయన్న 20 వేల రూపాయలు భరత్ లాల్ 20వేల రూపాయలు శేరాల శాంత 14 వేల రూపాయల చెక్కులను తీసుకున్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కష్ట కాలంలో సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసే విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి కీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్ పాలకవర్గం సభ్యులు పెద్ద సృజన్,కనుక నర్సయ్య కాంగ్రెస్ నాయకులు మహేందర్,సుమంత్,ఆల్గోట రాము పాల్గొన్నారు.

## వస్తువుల నాణ్యత,ప్రమాణులపై అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (జనం సాక్షి)**శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చిన్నమల్లారెడ్డి నందు బ్యూరో ఆఫ్ ఇండియా స్టాండర్డ్ స్టేట్ రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ విచ్చేసి విద్యార్థులకు వస్తువుల నాణ్యత మరియు ప్రమాణాలు గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నళినీ దేవి, క్లబ్ ఇన్చార్జ్ సంగీతారాణి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీఅభ్యర్థులను గెలిపించండి

**❑ బిఆర్ఎస్ కు ఓటు వేస్తే మోరిలో వేసినట్లే ❑ ఎమ్మెల్యే విజయరమణారావు ప్రచారం**





**సుల్తానాబాద్,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పదో వార్డు అభ్యర్థి అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్‌కు మద్దతుగా ప్రజలను కలిసి ఓట్లు అభ్యర్థించిన ఆయన, ఎనిమిదో వార్డు అభ్యర్థి చింతల రాజు, ఆరో వార్డు అభ్యర్థి బాకం సాయికిరణ్, యాదవ్, ఐదో వార్డు అభ్యర్థి గరిగె శోభారాణి శ్రీనివాస్, ఒకటో వార్డు అభ్యర్థి స్వరూప శేఖర్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని, కార్నర్ మీటింగ్లో పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టడంతో పాటు వివిధ కూడళ్లలో రోడ్డు షోలు, కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తూ రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే విజయ రమణారావు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోతో పాటు బైపాస్ రోడ్డు మంజూరు చేయించామని, ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు వీధుల్లో సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పట్టణంలోని అన్ని వార్డులకు తాగునీటి సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా నిధులను వేగంగా జమ చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి పేదలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్నామని గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వచ్చే బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ప్రజలకు గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ శ్రావణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు, సాయిరి మహేందర్,మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐల రమేష్, ఓదెల దేవస్థానం అధ్యక్షులు చీకట్ల మొండయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్నాయక్ దామోదర్ రావు, గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, న్యాతరి దేవేందర్, ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి మున్ను, కోట శ్రీనివాస్, కోట సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా వార్డుల ఇంచార్జులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పుష్కర ఏర్పాట్లకు పక్క ప్రణాళిక రూపొందించాలి

**- గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై సమీక్ష చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :** పుష్కర ఏర్పాట్లకు పక్క ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గోదావరి పుష్కరాల సమయంలో మంథని లో పుష్కర స్నానం చేసిన భక్తులు మిగిలిన దేవాలయాలను దర్శించుకునేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గత పుష్కరాల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్డిఓ లు బి.గంగయ్య, సురేష్, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ,ఇ.వై.టీం. తహారిం ఖాన్, జై దీప్ ,మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ ప్రొడక్ట్స్ అండ్ డిజిటల్ లిటరసీ పై అవగాహన సదస్సు




**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :** పెద్దపల్లి లోని ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో టాస్క్ సెంటర్లో బ్యాంకింగ్ ప్రొడక్ట్స్ మరియు డిజిటల్ లిటరసీ, బ్యాంక్ జాబ్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజశేఖర్ మరియు టాస్క్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గంగా ప్రసాద్ పాల్గొనడం జరిగింది. డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు డిగ్రీ విద్యతో పాటుగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ముందు నుండే ప్రిపేర్ కావాలని గ్రూప్స్ కానీ, బ్యాంకింగ్ సెక్టార్, రైల్వే మరియు ప్రభుత్వ ఉద్యోగాలకు డిగ్రీ విద్య ప్రామాణికమని ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించాలంటే అన్ని రకాలైన నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా టాస్క్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దీనిలో కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్, ఇంటర్వ్యూ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వాటికి సంబంధించిన అన్ని రకాలైన నైపుణ్యాలు ఇమిడి ఉన్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన బీకాం, బిబిఏ, బిఎస్సి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. టాస్క్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.కుమార్ మరియు ఉపాధ్యాయులు ఎంఏ సమద్ సరస్వతి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చొప్పరి అంజలి అరుణ్ కుమార్ను గెలిపించాలని ముత్యం సునీత ప్రచారం



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :** పదిహేనవ వార్డులో కారు గుర్తు విజయం వైపు ఒక్కసారి అవకాశం ఇస్తే వార్డును సుందరంగా తీర్చిదిద్దుతా చొప్పరి అంజలి అరుణ్ కుమార్ అన్నారు.టిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత పదిహేనవ వార్డులో చొప్పరి అంజలి అరుణ్ కుమార్ లను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యం సునీత మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పదిహేనవ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తున్న చొప్పరి అంజలి అరుణ్ కుమార్ ఇంటింటా ప్రచారం చేస్తూ విజయం దిశగా అడుగులు వేస్తున్నారని, ప్రచారంలో చొప్పరి అంజలి అరుణ్ కుమార్ కు అడుగడుగున నీరాజనాలు పలుకుతున్నారని, తాను గెలిస్తే వార్డులో ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తాను సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నిరంతరం మంచినీటి సరఫరాతో పాటు విద్యా వైద్యం పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వార్డును సుందరంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. పదిహేనవ వార్డులో అంజలి అరుణ్ కుమార్ ప్రచారం విజయం దిశగా అడుగులు వేస్తూ హోరా హోరీగా కొనసాగిస్తున్నారు.వార్డు అన్ని వర్గాల ప్రజలు చొప్పరి అంజలి అరుణ్ కుమార్ కారు గుర్తు విజయం కాయమంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముత్యం సునీత,పురం రమణ,వేయి కండ్ల నరేందర్,చొప్పరి సాయికుమార్,చొప్పరి వంశీ,టిఆర్ఎస్ నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలించిన పెద్దపల్లి డీసీపీ..



**గోదావరిఖని, జనంసాక్షి :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తో కలిసి అశోక్ నగర్, రమేష్ నగర్, చంద్ర శేఖర్, 7 ఎల్ ఈ పి, తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న భద్రతా చర్యలపై, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, సిబ్బంది కేటాయింపు వంటి అంశాలను డీసీపీ అధికారులతో చర్చించారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా నిబంధనలు ఖచ్చితంగా పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ కు వచ్చే ఓటర్లకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు

సందర్శించి, ఎఫ్.ఎల్.ఎన్ (తొలిమెట్టు) కార్యక్రమం అమలవుతున్న తీరును నిరంతర పర్యవేక్షించాలని, పాఠశాల విద్య లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా వారి సామర్థ్యాలు మేరుగుపడతాయని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు బోధనా ఉపకరణాలు సులభంగా అర్థమయ్యేలా టి.ఎల్.ఎమ్ (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ )ను విద్యార్థులు వినియోగించుకోవాలని ,పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలి కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి శారద, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ గౌడ్ ఎం.ఈ.ఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16న నియోజకవర్గ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు ఫిబ్రవరి 16 వ తేదీలలో సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాజయ్య తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో, బాల బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో హాజరుకావాలని సూచించారు. వివరాల కోసం ఎస్‌జీఎఫ్ మండలం కార్యదర్శి తాండ్ర ప్రణయ్ (09618336976),పీడీ లు వెంకటేష్ (09959779827), శ్రీవాణి,సత్యనారాయణ 9396540067 లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేష్, వెంకటేష్. విష్ణు, మధుకర్, హరికృష్ణ,రాజేందర్, ప్రశాంత్, సదానందం, సత్యం,అజ్జు,కుమార్, శ్రీవాణి, సంధ్య, సరోజ, మణిమాల, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## సుస్థిర వ్యవసాయ సంస్థ (ఎన్ జి ఒ) ఆధ్వర్యంలో

# కృషి సఖిలకు 5 రోజులు శిక్షణ

### శిక్షణ పూర్తి చేసుకున్న సఖిలకు సర్టిఫికెట్స్ అందజేసిన జిల్లా వ్యవసాయ అధికారి. శ్రీనివాస్

**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
సుస్థిర వ్యవసాయ సంస్థ (ఎన్ జి ఓ) ఆధ్వర్యంలో,జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ ఎం ఎన్ ఎఫ్) లో భాగంగా కృషి సఖిలకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమము 3 వ తేదీ నుండి 7 వ తేదీ వరకు పెద్దపల్లి మండలము బ్రాహ్మణపల్లి రైతువేదికలో నిర్వహించడం జరిగింది.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి జిల్లాలో 15 క్లస్టర్లను ఎంపిక చేయడం జరిగింది.ఒక్కో క్లస్టర్లో 125 మంది రైతులను ప్రకృతి వ్యవసాయం చేయడానికి ఎంపిక చేయగా.క్లస్టర్ లోని 125 మంది రైతులను ప్రోత్సహించడానికి మరియు మెళకువలు తెలియ చేయడానికి ఒక్కో క్లస్టర్ కి ఇద్దరు మహిళలను కృషి సఖి లుగా నియమించడం జరిగింది.ఈ ఎంపిక చేసిన కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయం పై 5 రోజులపాటు ప్రస్తుతం శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ రోజు చివరి రోజున సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందినటువంటి కృషి సఖి మహిళల కు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు కాంత రావు , డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్,అంజనీ , వ్యవసాయ అధికారులు అలివేణి , అనిత , (ఎల్ ఎన్ ఎఫ్ ఐ) ప్రతినిధులు రాజేష్,శివ,రైతు శిక్షకులు సుధాకర్,కృషి సఖి లు పాల్గొన్నారు.

## ఘనంగా అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరగింది.ఉదయం 8.30 గంటలకు గరుడాదివాహము, ధ్వజారోహణం తో మొదలై, 9.30 గంటలకు పల్లకి సేవ తరువాత చూడముచ్చటగా జరిగిన స్వామి వారి ఎదురుకోలు కార్యక్రమంను భక్తులు కనులారా వీక్షించారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు మరియు జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు. మరియు పెద్దపల్లి జిల్లా అన్ని శాఖల ఉద్యోగిమనులందరూ మరియు భక్తులందరూ స్వామి వారి కళ్యాణంను తిలకించి, స్వామి వారి ఆశీస్సులు స్వీకరించి, తదుపరి అన్నప్రసాదాన్ని సేవించి స్వామి వారి కృపా,కటాక్షాలకు పాత్రులయ్యారు.వేదిక మీద చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కచేరీ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ పాల్గొన్నారు. 21 జంటలు కళ్యాణం మీద కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొంకూరి శంకర్, ఆలయ కోశాధికారి శ్రీకాంత్, ఆలయ సలహాదారు ప్రభాకర్, సంఘ సభ్యులు సందీప్ రెడ్డి, సందీప్ రావు, మహేందర్ రెడ్డి, రాజనరేందర్, శ్రీధర్, శ్రీనివాస్, పురుషోత్తం, జగన్, అఖిల్, శ్రీనివాస్, నిఖిల్, రాజప్రసాద్, సురేష్, అనిత, శిల్పా, సౌమ్య, సరిత, రాజకుమార్, రాకేష్ లు పాల్గొన్నారు.



## టాస్క్ రివిజనల్ సెంటర్ లో విద్యార్థులకు ఉపాధి అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
పెద్దపల్లి(టాస్క్)రీజినల్ సెంటర్లో జిల్లా స్థాయి ఉపాధి అవగాహన మరియు బ్యాంకింగ్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా పరస్పరం నిర్వహించి, వారికి ఉపాధి అవకాశాలు, కెరీర్ ప్రణాళిక, పోటీ పరీక్షలపై ప్రోత్సాహకరమైన మార్గనిర్దేశం చేశారు.అనంతరం ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో బ్యాంకింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బ్యాంకింగ్ రంగంలోని అవకాశాలు, సేవింగ్స్, లోన్స్, డిజిటల్ బ్యాంకింగ్ మరియు ఆర్థిక సాక్షరత వంటి అంశాలపై విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించబడింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ జిల్లా మేనేజర్ శ్రీ గంగాప్రసాద్ ,రీజినల్ సెంటర్ ఇన్చార్జ్ కౌసల్య ,ట్రినిటీ డిగ్రీ కాలేజ్ మరియు గాయత్రి డిగ్రీ కాలేజ్లకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గోదావరిఖని ట్రినిటీ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ ఉగేందర్ , ట్రినిటీ డిగ్రీ కాలేజ్ (టి పి ఒ)శ్రీ రాకేష్ , అలాగే గాయత్రి డిగ్రీ కాలేజ్ (టి పి ఒ)శ్రీ సమద్ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## ఆశీర్వ దించండి..అభివృద్ధి చేసి చూపిస్తాం

**- పెద్దపల్లి మున్సిపల్ 24 వార్డులో ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**




**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ని , అమర్ నగర్ 24వ వార్డులో శుక్రవారం బీజేపీ అభ్యర్థి తాటిపర్తి సుధ రాజగోపాల్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, మాజి ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి నిర్వహించారు. స్థానిక ప్రజలను పలకరిస్తూ బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్తు లను గెలిపించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు.- పలు దుకాణాలు, ఇంటింటికి తిరుగి బీజేపీ కరపత్రాలు అందజేస్తూ కమలం గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు.జన నిరాజనాలు.. జై బీజేపీ నినాదాలు..- పెద్దపల్లిలో ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది.సురభికాలనీ అమర్ నగర్ 24వ వార్డులోనూ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ప్రచారంలో మహిళలు, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై బీజేపీ నినాదాలతో హోరెత్తించారు.

### ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం నగరపాలక సంస్థ ఓటర్ జాబితాలో ఓటరు నమోదు కాబడి మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఫిబ్రవరి 7, 8 తేదీలలో అవకాశం కల్పించడం జరిగిందని, ఎన్టిపిసి టిటిఎస్ లోని ఎంప్లాయ్ డెవలప్మెంట్ సెంటర్ మిలీనియం హాల్లో పోస్టల్ బ్యాలెట్, ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు.ఫిబ్రవరి 7,8 తేదీలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం పని చేస్తుందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకునే వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు పూరించి ఓటరు గుర్తింపు కార్డు ఎంప్లాయ్ గుర్తింపు కార్డు ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వులు జత పరిచి సమర్పించాలని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## పెద్దపల్లి 8వ వార్డులో బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**- పార్టీ లోకి ఆహ్వానించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమం 8వ వార్డు బిఆర్ఎస్ నాయకులు వడ్డేపల్లి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కాంగ్రెస్ పార్టీ విధానాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో విసుగుచెంది, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ,"ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తూ మాటలతోనే కాలం గడుపుతోంది. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది"అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాశి పాక వాసు,మైనార్టీ నాయకులు మొక్కిం,తిరుపతి, బాబా,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదు

### పెద్దపల్లి మున్సి పాలిటీ కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించిన పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణా రావు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 07(జనంసాక్షి) :**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి పట్టణంలోని 2 వ పాస్తాం లక్ష్మి వార్డు, 8వ ఎరుకల కల్పన వార్డు, 09వ ఎండీ నాదీమ్ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించి అదేవిధంగా వివిధ కూడళ్లలో రోడ్డు షో నిర్వహించి రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి పట్టణం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు తీసుకవచ్చామన్నారు. పెద్దపల్లికి ఆర్టీసీ బస్ డిపోతో పాటు బైపాస్ రోడ్డు మంజూరు చేయించామన్నారు.ప్రధాన హదారులను అభివృద్ధి చేయడంతోపాటు వీధుల్లో సిమెంట్రోడ్లు,మురికి కాలువలు నిర్మిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణపనులు జరుగుతున్నాయని, వాకర్స్ నడిచేందుకు వీలుగా మైదానాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణంలోని అనివాడలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. మహిళలకు ఆర్టీసీబస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచితవిద్యుత్, రైతు లకు 2లక్షల వరకు రుణమాఫీచేసి, 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమచేశామన్నారు. ఆరోగ్య శ్రీద్వారా 10లక్షలవరకు పెంచి ఉచితవైద్యాన్ని అందిస్తు న్నామని గుర్తుచేశారు. ఓట్ల సమయంలో వచ్చే బీఆర్ఎస్. బీజేపీలనిప్రజలుతరిమికొట్టాలన్నా రు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్నిచూసి ఈనెల 11న జరగనున్నఎన్నికల్లో చేతిగుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆయా వార్డుల ఇంచార్జు మరియు కార్యకర్తలు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే

# వేములవాడ అభివృద్ధికి కీలకం

### ఆది శ్రీనివాస్ అభివృద్ధి పనులపై హనుమంత్ రావు ప్రశంస

- కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు
- రాజన్న ఆలయం, బ్రిడ్జ్ పనులకు నిధుల మంజూరు
- ప్రతిపక్షాల గగ్గోలుపై ఆది శ్రీనివాస్ స్పందన





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 08 (జనంసాక్షి):** ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంత్ రావు ఓటర్లను హృదయపూర్వకంగా కోరారు. శనివారం సాయంత్రం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 4, 16, 18, 19 వార్డుల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్ట్రీట్ కార్నర్ సమావేశాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, హనుమంత్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడిన హనుమంత్ రావు.. వేములవాడను ఆది శ్రీనివాస్ ఎంతో అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు. గతంలో రమేష్ బాబు గెలిస్తే వేములవాడలో ఏమీ జరగలేదని, ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. రమేష్ జర్మన్‌లో ఉన్నట్లుగా ఎప్పుడూ కనిపించలేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, అమరుల త్యాగాలు చూసి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తుచేశారు. సిరిసిల్లలో ఇసుక లారీల వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోయారని, కేటీఆర్ ఇసుక లారీలను అడ్డుకున్నవారిని పోలీస్ స్టేషన్‌లో పెట్టి థర్డ్ డిగ్రీ చేశారని ఆరోపించారు. పదేళ్లలో కేటీఆర్ ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించి, హైదరాబాద్ నుంచి సిరిసిల్లకు రావడానికి మాత్రమే రోడ్డు వేసుకున్నారని, జిల్లాకు ఏమీ చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తోందని, మహిళలకు రేవంత్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని చెప్పారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. వేములవాడలో గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేస్తున్నామని, 28 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయంగా ఉండటంతో ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయని వ్యాఖ్యానించారు. కేటీఆర్ శుక్రవారం వేములవాడకు వచ్చి ప్రచారం చేశారని, కారు నుంచి దిగకుండా ప్రజలను పలకరించలేదని, ఓట్లు కావాలంటే ఎందుకు అంత చులకన చేస్తున్నారని ప్రశ్నించారు. కేటీఆర్‌కు సమయం చూసుకుని వేములవాడకు రమ్మని, తాను చేసిన అభివృద్ధి చూపిస్తానని ఆహ్వానించారు. కేటీఆర్ మీటింగ్‌ల పక్కనే అభివృద్ధి పనులు కనిపిస్తాయని, గత పదేళ్ల అసమర్థత వల్ల పక్కన పెట్టిన పనులను ఇప్పుడు తాము చేస్తున్నామని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణ భూసేకరణకు నిధులు ఇవ్వకపోతే రూ.12 కోట్లు ఇచ్చి పనులు చేస్తున్నామని, 80 ఫీట్ల రోడ్డు వెడల్పు కనిపించలేదా అని ప్రశ్నించారు. రాజన్నకు ఏటా రూ.100 కోట్లు ఇస్తానని మోసం చేశారని, క్షమాపణ చెప్పాలని కేటీఆర్‌ను డిమాండ్ చేశారు. బండి సంజయ్ ఏదో మాట్లాడుతున్నారని, తామెవరినీ బెదిరించలేదని, గత 12 ఏళ్లలో రాజన్న ఆలయానికి ఒక్క పైసా ఇవ్వలేదని విమర్శించారు. వేములవాడ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ స్ట్రీట్ కార్నర్ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేటితో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్ గడువు

### 216దరఖాస్తులు.. 134 మంది వినియోగించుకున్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11న జరుగుతున్న క్రమంలో ఎన్నికల విధులలో పాల్గొనున్న ఉద్యోగులకు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం ఉంటుంది. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో శనివారం వరకు 216 మంది పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తులు చేసుకోగ శనివారం వరకు134 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నేటి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వేసే అవకాశం ఉంటుంది.





## ఘనంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుని జన్మదిన వేడుకలు

- దర్వుల అశోక్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న పలువురు సినీ ప్రముఖులు



**తలకొండపల్లి ఫిబ్రవరి 07(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దర్వుల అశోక్ జన్మదిన వేడుకలు మెదక్ పల్లి గ్రామంలో ఘనంగా జరిగాయి.మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దర్వుల అశోక్ తన జన్మదిన వేడుక లను శనివారం నాయకులు,అభిమానులు,సినీ ప్రముఖుల సమక్షంలో ప్రత్యేకంగా తయారుచేసిన కేకును కోసి ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు సినీ నటుడు అభినవ్ సర్ధార్,ఆర్‌పి రియల్ ఎస్టేట్ మేనేజింగ్ డైరెక్టర్ రవి ప్రసాద్,ప్రముఖ యాంకర్ ప్రసన్న దాసు,సీరియల్ నటులు సెల్వరాజ్,పాల్గొని అశోక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన సినీ హీరో అభినవ్ సర్దార్ మాట్లాడుతూ..ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చే మంచి వ్యక్తిత్వం అశోక్,దని అన్నారు.అశోక్ కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలోనే కాకుం డా సామాజిక సేవల్లోనూ చురుకుగా పాల్గొంటూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారని కొనియాడారు.ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని,ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అవసరంలో ఉన్నవారికి నేనున్నాను అంటూ ముందుకు రావడం ఆయన ప్రత్యేకత అని తెలిపారు.అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామం లోని పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ పల్లి సర్పంచ్ ఆవురుచింతల రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగనాథం గౌడ్,విష్ణు గౌడ్, సత్యనారాయణ, అంజయ్య, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.